# సివిల్స్‌కు మరో 86 మంది

న్యూఢిల్లీ: 2015-సివిల్స్‌లో ఉత్తీర్ణులై రిజర్వ్ జాబితాలో ఉన్న 172 మందిలో 86 మందిని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) ఎంపిక చేసింది. యూపీఎస్సీ గతేడాది మొత్తం 1,078 మందిని సివిల్స్‌కు ఎంపిక చేసింది. అయితే మొత్తం ఖాళీలు 1,164 ఉండటంతో వెయిటింగ్ లిస్టులో మరో 82 మందిని ఎంపిక చేసింది. వీరిలో 69 జనరల్, 17 మంది ఓబీసీ వారున్నారు. సివిల్స్ పరీక్షలో మొత్తం మూడు దశలుంటాయి. అవి ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ. ఇందులో ఎంపికైన వారిని ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ తదితర విభాగాల్లో నియమిస్తారు.